RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :308 25 జనవరి 2026 ఆదివారం పేజీలు -8 వెల రూ 5-00

## ఆమె ఐపీఎస్.. ఆయన ఐఏఎస్.. నిరాడంబరంగా పెళ్లి

**చౌటుప్పల్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో ఒక్కటైన జంట**

**చౌటుప్పల్ రూరల్, జనవరి 24** : ఈ రోజుల్లో పెళ్లంటే? పెద్ద ఎత్తున షాపింగ్?తో మొదలు పెడితే ప్రీ-వెడ్డింగ్ షూట్, మెహందీ, హల్దీ, సంగీత్, ఎదుర్కోళ్లు, వందల మంది అతిథిగణం మధ్య రిసెప్షన్? ఇలా రూ.లక్షలు, కోట్లలో ఖర్చు! పైగా ఓ రెండు నెలల ముందు నుంచే ఎన్నో పనులూ.. టెన్షన్లూ!! మరి.. ఆ వధూవరులు సివిల్? సర్వీస్? అధికారులైనప్పుడు ఆ హంగూ ఆర్భాటాలు ఇంకే స్థాయిలో ఉండాలి కానీ.. ఆ జంట అత్యంత నిరాడంబరంగా వివాహబంధంతో ఒక్కటైంది. సింపుల్?గా రిజిస్టర్? మ్యారేజీ చేసుకొని.. పెళ్లిళ్ల కోసం అప్పులు చేసి మరీ భారీగా ఖర్చు పెడుతున్న మధ్య తరగతి కుటుంబాలకు గొప్ప సందేశాన్నిచ్చింది. ఆ వధూవరులు.. సుర్కంటి శేషాద్రిని రెడ్డి (29), నెల్లూట్ల శ్రీకాంత్? రెడ్డి (28). శేషాద్రిని రెడ్డి స్వస్థలం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం. ఆమె 2021 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ డీసీపీగా పనిచేస్తున్నారామె. శ్రీకాంత్ రెడ్డి స్వస్థలం ఏపీ కడప జిల్లా ఓల్డ్ గాంధీనగర్ చెన్నూర్. 2025 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ శేషాద్రిని-శ్రీకాంత్ పెళ్లిని పెద్దలు నిర్ణయించారు. శనివారం చౌటుప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో కొద్ది మంది కుటుంబసభ్యుల సమక్షంలో వివాహం చేసుకున్నారు.


రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న 'అక్షర సవాల్' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# మహానగర్ విస్తరణకు ఆర్థిక కష్టాలు

**హైదరాబాద్, జనవరి 24**:హైదరాబాద్ మహానగర విస్తరణ జలమండలికి కొత్తగా ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటికే ప్రతి నెలా రూ.130కోట్ల లోటుతో నడుస్తున్న జలమండలికి కొత్త ప్రాంతాలను తీసుకురావడంతో ఆందోళన కలిగిస్తోంది.ఇప్పటి వరకు జలమండలి పరిధి అధికారికంగా 1450.2 చదరపు కిలోమీటర్లు. తాజా విస్తరణతో 2,053.2 చదరపు కిలోమీటర్లు కానుంది. విలీనమైన ప్రాంతాల్లో భారీ సంఖ్యలో కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. సిబ్బందిని అదనంగా నియమించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జలమండలికి భారీగా నిధులు అవసరం కానున్నాయి. కొత్తగా విలీనమవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వమే ప్రత్యేకంగా నిధులు అందించాలిహైదరాబాద్ నగరంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్టు ప్రకటించిన ప్రభుత్వం.. అదే తరహాలో ప్రజాసమస్యలపై ఫోకస్? పెట్టేందుకు, హైదరాబాద్?ను మరింత గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు సిద్ధమైంది. జీహెచ్ ఎంసీ 300 వార్డులుగా విస్తరించినట్టు ప్రభుత్వం తెలిపింది. ఇప్పుడు అదే తరహాలో జలమండలిని విస్తరించేందుకు



ప్రణాళికలు రూపొందించినట్టు అధికారులు తెలిపారు. ప్రతి ప్రాంతంలోనూ సమస్యలను సూక్ష్మ స్థాయిలో - మిగతా5లో



## జనాభా లెక్కల నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 24**:దేశవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జనాభా లెక్కల ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనాభా లెక్కల నోటిఫికేషన్?ను విడుదల చేస్తూ, మొదటి దశలో ఇండ్ల గణన కోసం అడిగే 33 ప్రశ్నల జాబితాను వెల్లడించింది. డిజిటల్ పద్ధతిలో జరగనున్న ఈ భారీ ప్రక్రియ కోసం యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. తొలి దశలో మీ ఇంటి పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, వసతులపై దృష్టి సారించనున్నారు.

సర్వేయర్లు అడిగే ప్రశ్నల జాబితా ఇలా ఉంది

ఇంటి నిర్మాణం: ఇంటి గోడలు, పైకప్పు, ఫ్లోరింగ్ కు వాడిన పదార్థాలు ఏంటి?

**నివాస వివరాలు:** ఇంటి సంఖ్య, ఇంటి యాజమాన్య స్థితి, కుటుంబంలో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య, గదుల సంఖ్య. కుటుంబ - మిగతా5లో



## సింగరేణి టెండర్లపై విచారణ..

**హైదరాబాద్,జ నవరి 24**:తెలంగాణకు ఆత్మగా భావించే సింగరేణి ప్రతిష్టను దెబ్బ తీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్న వివాదంతోపాటు 12 ఏళ్లలో జరిగిన పరిణామాలపై కూడా విచారణకు తాము సిద్ధమని అన్నారు. ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని కోల్పోయేలా ప్రవర్తించ వద్దని ఆయన సూచించారు. సృజన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆ వ్యక్తి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కుటుంబానికి దగ్గరి బంధువు అని చెప్పారు. ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన మీటింగ్ లో చాలా అంశాలను మల్లు భట్టి విక్రమార్క వివరించారు. సింగరేణి టెండర్ల ప్రక్రియలో సైట్ విజిట్ అనే అంశంపై - మిగతా5లో

# స్టార్టప్ ల కేంద్రంగానే టీ హబ్....

**రేవంత్ సర్కార్ క్లారిటీ**

**హైదరాబాద్, జనవరి 24**:తెలంగాణలో స్టార్టప్?లను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన టీ హబ్?ను ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వడం లేదని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికాలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్?తో మాట్లాడారు. టీ హబ్?ను స్టార్టప్?లకు కేంద్రంగానే ఉంచాలని చూసించారు. అక్కడికి ప్రభుత్వ కార్యకలాపాలను తరలించొద్దని సూచించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీస్?లను వేరే ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని చెప్పారు. హైదరాబాద్?లో చాలా ప్రభుత్వ ఆఫీస్?లు ఇంకా అద్దె భవనాల్లో ఉంటున్నాయి. అయితే వాటికి నెల నెల కోట్ల రూపాయల అద్దెలు చెల్లించడం ప్రభుత్వానికి భారంగా మారుతోంది. అందుకే వాటిని ప్రభుత్వ భవనాలకు తరలించాలని ఆలోచించారు. అయితే ఇంక్యుబేటర్, ఇన్నోవేషన్, స్టార్టప్?లను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన టీ హబ్?లోకి తరలిస్తున్నారనే వార్త ఈ టైంలో ప్రచారంలోకి వచ్చింది. వెంటనే ప్రతిపక్షాలు స్వరం పెంచాయి. ముఖ్యంగా బీఆర్?ఎస్? ఈ నిర్ణయం సరికాదని మండిపడింది. నాడు స్టార్టప్?లకు ప్రాణం పోసేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ఇప్పుడు వాటిని కాంగ్రెస్



ప్రభుత్వం చంపేస్తోందని విమర్శించింది. ఇది ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని ఆరోపణలు చేసింది. గంటల వ్యవధిలోనే సోషల్ మీడియాలో దీనిపై చర్చ మొదలైపోయింది. జరుగుతున్న ప్రచారాన్ని జరగబోయే ప్రమాదాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. సీఎస్? రామకృష్ణారావుకు ఫోన్ చేసి అలాంటి ఆలోచనలు చేయొద్దని సూచించారు. దానికి బదులు వేరే ప్రభుత్వ బిల్డింగ్స్?లో ఉన్న స్పేస్?ను వాడుకోవాలని అన్నారు. టీ హబ్ కేవలం స్టార్టప్?లకు కేంద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. బస్‌స్టాండ్ ప్రారంభం...

**భక్తులు, ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**
**మేడారం జాతర..2026కు చారిత్రాత్మక రవాణా మౌలిక వసతులు...**

**మేడారం / ములుగు ప్రత్యేక ప్రతినిధి, అక్షర సవాల్** :మహాజాతర 2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000 ఆర్.టి. సి. బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర



ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు.జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆర్టీసీ మేనేజింగ్



డైరెక్టర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా RTC బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా...

**హైదరాబాద్, జనవరి 24**:అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, మేడ్చల్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా విడిపోతుందని మంత్రి వెంకటరెడ్డి ప్రకటించడంతో జిల్లాలో కొత్త వాటిపై తీవ్ర చర్చ జరుగుతోంది. 2028 వరకు నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందో లేదోనని అనుమానాలు వెలువడుతున్న వేళ మంత్రి వెంకట్ రెడ్డి దీనిపై క్లారిటీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల నాటికి మేడ్చల్ మూడు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని అనడమే గాక, రాష్ట్రంలో 153 అసెంబ్లీ నియోజకవర్గాలలో 125 గెలుపొందుతామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన జరిగితే 153 కు పెరుగుతాయి. మంత్రికి పక్కా సమాచారం ఉండడం వల్లే క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ప్రకటనతో ఆశావహులు ఉత్సాహపడుతున్నారు. తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో సుమారు 7 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుగా విడిపోతే తమ నియోజకవర్గంలోనూ మూడు ఏర్పడుతాయని కుతుబు ల్లాపూర్ నాయకులు భావిస్తున్నారు.మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్పల్లి నియోజక వర్గాలలోనూ కొత్తవి ఏర్పడనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రకటించగా, మరికొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మహిళా బిల్లు ఆమోదించిన సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన చేసి మహిళా రిజర్వేషన్లు అమలు - మిగతా5లో

# విగ్రహాలు ఉండవు.. గంటలూ మోగవు..

**సమ్మక్క, సారలమ్మ కంటే ఆమెకే తొలి పూజ..**

**వరంగల్, జనవరి 24** :దట్టమైన అడవి.. పక్కనే చిలకలగుట్ట.. చెంతనే జంపన్న వాగు.. అలాంటి చోట వెలిశారు సమ్మక్క, సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు.. తాము వెలసిన ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారు. ఏ ముహూర్తంలో అయితే ఆదివాసి దేవతామూర్తులు



తమ ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారో.. అప్పటినుంచి ఆ ప్రాంతం భక్తజనం గుడారంగా మారిపోయింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతర కన్నుల పండువగా సాగుతూ ఉంటుంది. లక్షల మంది భక్తులు ఈ జాతరకు వస్తూ ఉంటారు. తద్వారా ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా పేరు తెచ్చుకుంది.మేడారంలో సమ్మక్క, సారలమ్మ కు ప్రత్యేకంగా విగ్రహాలు ఉండవు. అక్కడ గంటలు కూడా మోగవు. వేదమంత్రాలు మచ్చుకు - మిగతా5లో

# సంపాదకీయం

## ఇరవై ఏళ్ల పోరాటం.. ఇంకా దక్కని పెన్షన్ హక్కు!

'దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించట్లేదు' అన్న నానుడి నేటి 2003 డీఎస్సీ ద్వారా ఎంపికై, 2004 సెప్టెంబర్ తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల పరిస్థితికి అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. నియామక ప్రక్రియ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఆలస్యమైందన్న ఒకే ఒక్క కారణంతో వేలాది మంది ఉద్యోగులను బలవంతంగా నూతన పెన్షన్ విధానం (సీపీఎస్) పరిధిలోకి నెట్టివేయడం ఘోరమైన అన్యాయం. పెన్షన్ అనేది భిక్ష కాదు.. అది ఉద్యోగి హక్కు అని న్యాయస్థానాలు స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వాలు నేటికీ ఆ వాస్తవాన్ని విస్మరించడమే ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఉద్యోగ విర మణ అనంతరం తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందనుకున్న పెన్షన్ విధానాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్యగా వారు పరిగణిస్తున్నారు. సుమారు ముప్పై సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగికి పెన్షన్ అందించకపోవడం ఉద్యోగులను వంచించడమే అవుతుంది. 2004 కన్నా ముందు ప్రభుత్వాలు ఏ విధంగా ఉద్యోగులకు పెన్షన్ అందించాయి? అది ఇప్పుడు ఎందుకు సాధ్యపడడం లేదు? పీఎఫ్ఆర్డిఏ చట్టం ప్రకారం 2004 జనవరి 01 నుండి మన దేశంలో ప్రవేశ పెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలులో భాగంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 01 నుండి సీపీఎస్ విధానం అమలు అవుతోంది. అయితే, సీపీఎస్ అమలు తేదీ కంటే ముందే నోటిఫికేషన్లు విడుదలై నియామక ప్రక్రియ ఆలస్యం కావడం వలన సీపీఎస్ అమలు తేదీ తరువాత నియామకం జరిగిన ఉద్యోగులను బలవంతంగా నూతన పెన్షన్ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇలా తమకు జరిగిన అన్యాయం గురించి కేంద్రప్రభుత్వం దృష్టికి ఉద్యోగులు తీసుకువెళ్లిన నేపథ్యంలో వారికి న్యాయం చేకూరుస్తూ కేంద్రం 2004 జనవరి తరువాత జాయిన్ అయిన వారిని పాత పెన్షన్ పరిధిలోకి తీసుకువస్తూ మెమో విడుదల చేసింది. అలాగే 2003 డిసెంబర్ 22 నాటికి నోటిఫికేషన్ విడుదల అయి 2004 తర్వాత నియామకాలు జరిగి సీపీఎస్ విధానంలో కొనసాగుతున్న వారినందరినీ పాత పెన్షన్ పరిధిలోకి తీసుకు వెళ్లేలా ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. పీఎఫ్ఆర్డిఏ చట్టం ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే మార్పులు చేర్పులు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనుసరించవలసి ఉంటుంది. ఆ లెక్కన రాష్టంలో కూడా రాష్ట్రంలో సీపీఎస్ అమలు తేదీకి ముందు నోటిఫికేషన్ విడుదల అయిన నియామకం కాబడిన ఉద్యోగులను ఓపీఎస్ చేర్చాలి. కానీ వారిని సీపీఎస్ పరిధిలోకి వచ్చి అన్యాయం చేశారు. ఈ విషయమై రెండు దశాబ్దాలకు పైగా అనేక ధర్నాలు, ఉద్యమాలు, నిరసనలు చేసినప్పటికీ సమస్య సమస్యగానే మిగిలిపోవడం శోచనీయం. ప్రభుత్వాలు ఎన్ని మారినా సీపీఎస్ ఉద్యోగుల గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు నూతన పెన్షన్ విధానం రద్దు కోసం చెయ్యని ధర్నా లేదు, కలవని పార్టీ లేదు. రద్దవడం మాట అటుంచితే ప్రభుత్వం దానిని రద్దు చేసే దిశగా ఆలోచన చేయడం మానేసి సరికొత్త స్కీంలను తీసుకురావడం విడ్డూరం.. ఆ కోవలో కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ పథకం ప్రవేశపెట్టింది. ఇక రాష్ట్రాల్లోనైతే ప్రతీ ఐదేళ్ల కొకసారి రాజకీయ పార్టీలకు సీపీఎస్ విధానం రద్దుచేస్తామని తమ తమ మేనిఫెస్టోల్లో పెట్టుకొని ఉద్యోగుల ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన తదుపరి ఆ ఊసే ఎత్తక పోవడం పరిపాటిగా మారిపోయింది. కేవలం పంజాబ్, హర్యానా, ఛత్తీస్ ఘడ్, కర్ణాటక మొదలైన రాష్ట్రాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. ఈ నేపథ్యంలో మిగితా రాష్ట్రాలు కూడా ఆ దిశగా అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఉంది. కొత్త పెన్షన్ అమలు చేస్తున్న ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అధ్యయనం చెస్తే సీపీఎస్ రద్దు చేయడం సాధ్యమయ్యే ప్రక్రియే. ఈ రద్దు లక్షా అరవై వేల ఉద్యోగుల కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశంగా ప్రభుత్వం పరిగణించి వెంటనే రద్దు దిశగా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం సమస్య తీవ్రతను అర్థం చేసుకోవాలి. రాష్ట్రోపాధ్యాయ సంఘం సీపీఎస్ రద్దును కోరుతూ 2018లోనే ఓరుగల్లు నడిబొడ్డున మహాధర్నా నిర్వహించి పాత పెన్షన్ ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేసింది. ఇక గత ఇరవై ఏళ్లుగా ఏటా సెప్టెంబర్ మొదటి తేదీన పెన్షన్ విద్రోహ దినంగా జరుపుతున్న నేటికి సీపీఎస్ విధానం రద్దుకాకపోవడం శోచనీయం. ప్రభుత్వాలు ఈ విధానం రద్దును ఒక రాజకీయ ప్రక్రియగా కాకుండా ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసాను కల్పించే దిశగా ఆలోచించి రద్దుకు చర్యలు చేపట్టాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో పాత పెన్షన విధానాన్ని పునరుద్ధరిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి. ఆ ప్రకారం ముందుగా కేంద్ర ప్రభుత్వం సూచించిన మాదిరిగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలి.

# వరంగల్ జిల్లా కలెక్టర్ కు విశిష్ట గౌరవం

## ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు

**వరంగల్,జనవరి అక్షర సవాల్ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో వరంగల్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. నేడు (జనవరి 25) హైదరాబాద్?లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా మరియు నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై




స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ,జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ అవార్డు వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

### ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ...

# కరపత్రాల ఆవిష్కరణ...

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,జనవరి 24,అక్షర సవాల్ :** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్?లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్పేయి చేతుల మీదుగా ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్?ఎస్?సీ) వంటి వివిధ పోటీ పరీక్షలకు ఎస్సీ స్టడీ సర్కిల్ హనుమకొండ కేంద్రంలో ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్?లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్షిక ఆదాయం రూ.3 లక్షల వరకు ఉన్న అభ్యర్థులు http://tsstudycircle.co.in/ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఫిబ్రవరి 8 (ఆదివారం)న హనుమకొండలో ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత శిక్షణ కల్పిస్తామని చెప్పారు. ఈ సదావకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (డీఎస్సీడీవో), ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్ మోహన్, ఆర్డీవోలు వరంగల్ ,నర్సంపేట సుమ,ఉమా రాణి లు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సవాల్ క్యాలండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ మామిండ్ల రాజు..



**హనుమకొండ జనవరి 24 అక్షర సవాల్ :** 2026 నూతన సంవత్సర అక్షర సవాల్ దినపత్రిక క్యాలెండర్ ను గ్రేటర్ వరంగల్ 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆవిష్కరించారు. శనివారం హంటర్ రోడ్ లోని న్యూ శాయంపేట లో గల కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో... అక్షర సవాల్ చైర్మన్ బాలాజీ నాయక్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించి న అనంతరం ఆయన మాట్లాడుతూ... అక్షర సవాల్ దినపత్రిక యాజమాన్యం అంతర్జాతీయ జాతీయ రాష్ట్రసంచలన వార్తలను అందిస్తూ... పాఠకుల కోసం ప్రత్యేకంగా సినిమా,హెల్త్,క్రీడల వార్తలను సైతం అందించడం గొప్ప విషయం అన్నారు. రానున్న రోజుల్లో అక్షర సవాల్ కు పేరు ప్రఖ్యాతలు రావాలని ఆయన పేర్కొన్నారు.

# బిసి, ఎస్సీ, ఎస్టీ,జేఏసీ ఆవిర్భావం...

## వరంగల్ వేదికగా ఏకమైన... సబ్బండ వర్గాలు..

**వరంగల్ జనవరి 24 అక్షర సవాల్ :** వరంగల్ వేదిక గా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ.. ఆవిర్భవించింది. డా.. శారదన్ సారధ్యంలో... సబ్బండ వర్గాలు ఏకం కావాలనినాయకులు పిలుపునిచ్చారు. ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నంగారభేరి బానోతు సునీల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బి సి, ఎస్సి, ఎస్టీ మైనారిటీ లు అందరూ కలసి రాజ్యాధి కారం సాధించ బోతుందని, అదే విధంగా డాక్టర్




విశారదన్ నాయకత్వం వహిస్తున్న జె ఏ సి అన్ని జిల్లాల్లో కమిటీ లు వేయాలని .2029 లో తెలంగాణ రాష్ట్రశ్ లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అదే విధంగా గా పార్లమెంట్ లో కూడా పోటీ చేస్తుందని, బీసీ రిజర్వేషన్ కోసంఎల్ హెచ్ పి ఎస్ నంగరభేరి ఎప్పుడూ మద్దతు ఉంటుందని బానోత్ సునీల్ నాయక్.. అన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ దొంగలను

# సాక్షులుగా పిలవడమేంటి

### రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే

### సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్:**కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుంది. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. శనివారం అయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి భట్టి చెబుతున్నారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలి. 2014 నుండి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే... గుజరాత్ ను ఎందుకు లాగుతున్నారు? సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే... ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోంది. కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమే. సింగరేణిలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారు. రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.... అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా భాగోతం మీరు బయటపెడితే... మీ భాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తరువాత - మిగతా5లో

### ఒక వైపు సొంత జిల్లా..

## మరోవైపు పార్లమెంట్ ఇన్ చార్జ్ బాధ్యతలు



**హైదరాబాద్, జనవరి 24:** రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నా రు. మున్సిపోల్స్ లో భారీసంఖ్యలో మున్సిపల్, కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్ చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం, జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్ చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో - మిగతా5లో

# మణుగూరులో సీఎం పీఎఫ్ చుట్టూ ముసురుకున్న మబ్బులు..

**అధికార హోదా ఉన్న చర్యలేని సెక్యూరిటీ ఆఫీసర్...?**

**విచారణ మొదలైతే కదిలే అక్రమాల గుట్టలు...!**

**ఎవరి అండతో ఇంత ధైర్యం...? ఎవరి ఆశీస్సులతో ఈ దందా...?**

**మణుగూరు లో భద్రత కాదు భయభ్రాంతుల పాలన...!**




**భద్రాద్రి కొత్తగూడెం:**మణుగూరు ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్?కు అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల జీవితాల్లో సీఎం పీఎఫ్ ఓ భరోసాగా ఉండాలి. కానీ అదే పీఎఫ్ ఇప్పుడు వారికి ఆందోళనగా మారింది.మురళి ఏజెన్సీకి చెందిన పలువురు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నెలల తరబడి పనిచేస్తున్నా, తమ సీఎం పీఎఫ్ ఖాతాల గురించి సరైన సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “డబ్బులు కట్ అవుతున్నాయౌ కానీ పీఎఫ్ ఎక్కడ ఉంది?” అన్న ప్రశ్నలు వారిని వెంటాడుతున్నాయి.ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన చోటే మరో కథ మొదలవుతోంది. సీఎం పీఎఫ్ దరఖాస్తులపై అసలు సంతకాలు లేకుండానే, ఒక ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ దొంగ సంతకాలు సృష్టించి గార్డుల నుంచి రుసుములు వసూలు చేశాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బయటకు రాకుండా ఉండేందుకు పత్రాల మీదే ఆటలాడినట్టు కార్మికులు చెబుతున్నారు.ఇదంతా తెలిసినా తెలియనట్టుగా వ్యవహరిస్తున్న ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దరఖాస్తులపై సిఫారసులు, సంతకాలు ఎలా వచ్చాయన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ కుంభకోణం జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నేరెత్తినట్టు ఉండటంతో కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోంది.“ఇది ఒక్కరి తప్పు కాదౌ వ్యవస్థలోనే లోపం ఉంది” అంటున్నారు కార్మిక సంఘ నేతలు. సరైన విచారణ జరిపితే ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**ఇప్పుడు మణుగూరులో వినిపిస్తున్న ఒక్కటే డిమాండ్**

సీఎం పీఎఫ్ గందరగోళంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేకపోతే భద్రత కాపాడే చేతులే తమ భవిష్యత్తు కోసం పోరాడాల్సిన పరిస్థితి తప్పదని కార్మికులు చెబుతున్నారు.

# సీపీఆర్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఛీఫ్...

**హైదరాబాద్ :**గుండెపోటుతో ప్రాణాపాయంలో ఉన్న వారికి సకాలంలో సీపీఆర్ చేయడం వల్ల వారికి పునర్జన్మం అందించినట్లు అవుతుందని టీపీసీసీ చీఫ్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రతిఒక్కరు సీపీఆర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెక్రెటేరియట్ ముందు సీపీఆర్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యాలయంలో మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తో కలిసి మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో 2 లక్షల మందికి ఈ సీపీఆర్ పై శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని తలపెట్టిన ఫౌండేషన్ చైర్పర్సన్ కంజర్ల విజయలక్ష్మిని అభినందించారు. ప్రతి గ్రామానికి ఒక సీపీఆర్ అంబాసిడర్ ను తయారు చేసి , గుండె పోటు మరణాలను తగ్గించాలని ఆకాంక్షించారు. అజారుద్దీన్ మాట్లాడుతూ... ఇటీవల గుండె పోటుతో మరణించే వారి సంఖ్య పెరగడం బాధాకరం అని అన్నారు. ప్రతిఒక్కరు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూచించారు. సీపీఆర్ నేర్చుకోవడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం దక్కుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతం కావాలని అజారుద్దీన్ ఆకాంక్షించారు.

# ప్రవీణ్ కుమార్ యూ టర్న్...



**హైదరాబాద్, జనవరి 24:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణాధికారిగా ఉన్న సజ్జనార్?పై తాను చేసిన వ్యాఖ్యలకు సంబంధించి పోలీసులు నోటీసులు జారీ చేయడంపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్పందించారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ నేతలకు మద్దతుగా ప్రెస్ మీట్ పెట్టిన 12 గంటల వ్యవధిలోనే, అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. కేటీఆర్, హరీష్ రావు వంటి నాయకులను విచారణ పేరిట వేధిస్తున్న తీరును ప్రశ్నించినందుకే ప్రభుత్వం తనపైకి పోలీసులను పంపిందని ఆయన ఆరోపించారు. బెదిరింపులకు తాను భయపడబోనని, తన వద్ద ఉన్న సమాచారంతోనే నోటీసులకు సమాధానం ఇస్తానని స్పష్టం చేశారుప్రవీణ్ కుమార్ తన వివరణలో ప్రధానంగా నైతికత అంశాన్ని తెరపైకి తెచ్చారు. గతంలో ఓటుకు నోటు కేసు సమయంలో తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం ఆంధ్రప్రదేశ్ నేతల ఫోన్లను ట్యాప్ చేసిందంటూ 2015లో ఏపీలో పలు కేసులు నమోదయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో సజ్జనార్ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక అధికారిగా ఉన్నందున, ఇప్పుడు అదే ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఏర్పాటైన సిట్ కు ఆయన నేతృత్వం వహించడం నైతికంగా సరికాదని తాను అభిప్రాయపడినట్లు తెలిపారు. నోటీసులో పేర్కొన్నట్లుగా తాను సజ్జనార్ పై కేసులు ఉన్నాయని అనలేదని, గతంలోని కేసుల కారణంగా ఆయన విచారణాధికారిగా ఉండటాన్ని మాత్రమే ప్రశ్నించానని సమర్థించుకున్నారుఫోన్ ట్యాపింగ్ అనేది దేశ రక్షణ , వ్యవస్థీకృత నేరాల నియంత్రణ కోసం చట్టబద్ధంగా జరిగే ప్రక్రియ అని, దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ వాదించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గతంలో ట్యాపింగ్ గురించి చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. కేవలం రాజకీయ ప్రతీకారంతోనే బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెడుతున్నారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై గొంతెత్తడం తన రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఆయన ఉద్ఘాటించారు. తన వ్యాఖ్యలు ఏ అధికారి లేదా రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి ఉద్దేశించినవి కావని ఆయన క్లారిటీ ఇచ్చారు. బహిరంగంగా సజ్జనార్?పై తీవ్ర విమర్శలు చేసి, తీరా నోటీసులు అందగానే తాను అలా అనలేదు అని వివరణ ఇచ్చుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సజ్జనార్ ఇచ్చిన రెండు రోజుల గడువులోగా ప్రవీణ్ కుమార్ సమర్పించే సమాచారం ఏ విధంగా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆ సమాచారం పోలీసులను సంతృప్తి పరచకపోతే, ఆయనపై సివిల్ , క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పరిణామాలతో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ఇప్పుడు అధికారులకు మరియు రాజకీయ నేతలకు మధ్య సవాలుగా మారింది

# ఎనిమిది మంది మావోయిస్టులు లొంగుబాటు

**రామగుండం:**కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టు ల లొంగిపోయారు.లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. ధర్మాజీ శ్రీకాంత్, పొడియం కాములు, ముడియం జోగ, కుంజం, మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు, లొంగిపోయారు శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛతీస్ ఘడ్ రాష్ట్రం , బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారు.

# టీ హబ్ లో... 39 సర్కారీ కార్యాలయాలు



**హైదరాబాద్, జనవరి 24 :**ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మార్చాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ప్రజాధనాన్ని ఆదా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 39 కార్యాలయాలు, విద్యుత్, కాలుష్య నియంత్రణ మండలి, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఇతర శాఖల కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోకి తరలనున్నాయి. టీ–హబ్, గృహకల్ప వంటి చోట్ల వీటికి ప్రత్యేక భవనాలను కేటాయించారు. అద్దెల భారం నుంచి తప్పించుకునేందుకే ప్రభత్వం ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఈక్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే.. బైరామల్ గూడ, బోవరంపేట, హయత్ నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్ లను.. ఎర్రమంజిల్ లోని పాత ఆర్అండ్ బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్ లోని తుల్జా గూడా కాంప్లెక్స్ లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్ పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా.. కూడా మొజాంజాహి మార్కెట్ , హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్ లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు.ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రెస్?లు కూడా మారనున్నాయి.ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న ‘గృహకల్ప’ కాంప్లెక్స్ లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్ బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్ లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీకసులను కూడా అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మారుస్తున్నారు. నార్సింగి, వట్టినాగులపల్లిలో ఉన్న గండిపేట, శేరిలింగంపల్లిసబ్ రిజిస్ట్రార్ ఆఫీసులతో పాటుగా రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులను.. రాయదుర్గం పన్మక్తలోని టీ–హబ్ భవనంలోకి తరలించనున్నారు.ఇక కుకట్ పల్లి సబ్ రిజిస్టార్ ఆఫీసును కేపీహెచ్ బీ ఫేజ్–1లోని కమర్షియల్ కాంప్లెక్స్ లోకి మార్చబోతున్నారు. దీంతో పాటుగా బాలానగర్, ఎస్ ఆర్ నగర్ ఏరియాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను వెంగళరావు నగర్ లోని మెడికల్ డిపార్ట్ మెంట్ క్వార్టర్స్ కు తరలిస్తున్నారు. వీటితో పాటు ప్రస్తుతం ఐటీ శాఖకు చెందిన ఫైబర్ నెట్ కార్యాలయాన్ని హైటెక్ సిటీలోని నాక్ క్యాంపస్ కు తరలించనున్నారు.

# అనర్హులకు ఐఏఎస్ హోదా

**పనిచేసిన సామాజిక ఫార్ములా**



**హైదరాబాద్, జనవరి 24:** తాజాగా 16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇలా ఐఏఎస్ కన్?ఫర్మ్ అయి న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని, అయినా.. ఇటు రాష్ట్ర స్థాయిలో పెద్దల ఆశీస్సులు అందుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అనర్హులకు ఐఏఎస్ హోదా ఇచ్చారంటూ.. అటు రెవెన్యూ శాఖ అధికారుల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తంకావడం గమనార్హం. గతంలో రిటైర్డ్?మెంట్ (60 ఏండ్లు)కు 5 ఏండ్ల కన్నా ముందు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయరాదనే నిబంధన ఉండేది. తరువాత దానిని మూడేండ్లకు తగ్గించారు. అయితే తాజాగా ఐఏఎస్ కన్ ఫర్మ్ చేసిన జాబితాలో ఇద్దరు అధికారుల పుట్టిన సంవత్సరం 1966 జూన్?గా ఉంది. అంటే మరో ఆరు నెలల్లో వారు రిటైర్డ్ అవుతారు. మరి వారికి ఎలా వచ్చిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏసీబీ, విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలు ఎదుర్కొంటున్న అధికారులకు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. అయితే తాజాగా కన్?ఫర్మ్ చేసిన జాబితాలో ఒక అధికారి.. గతంలో ఒక మంత్రి వద్ద పనిచేశాడని, ఆయనపై ఈడీ కేసు నమోద య్యి, విచారణ ఎదుర్కొంటున్నారు. మరి ఆయనకు ఎలా ఐఏఎస్ కన్ ఫర్మ్ చేశారనేది కేంద్ర డీవోపీటీ అధికారులకే తెలియాలి. ఇందులో ‘రెడ్డి’ ఫార్ములా ప్రయోగించారని, అందుకే రాష్ట్రం నుంచి ఆయన పేరు ఢిల్లీకి వెళ్లిందని, అక్కడ కూడా మేనేజ్ చేయడంతో కేసుల విషయాలను పట్టించు కోకుండా ఐఏఎస్ కన్?ఫర్మ్ అయ్యిందనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. పైగా తాజాగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక అధికారి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. వాస్తవానికి ఆ అధికారి పేరు కూడా ఈ జాబితాలో ఉండేందుకు ప్రయత్నించారని.. అయితే ఏబీసీ కేసు ఉండటంతో.. ఆయన పేరును పక్కనపెట్టారని చర్చ జరుగుతోంది. మరి అలాంటప్పుడు ఈడీ కేసు ఉన్న అధికారికి ఐఏఎస్ కన్?ఫర్మ్ ఎలా చేస్తారంటూ రెవెన్యూ అధికారులే ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి ప్రతియేటా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయాలంటే.. సీనియారిటీ లిస్ట్?ను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నోటిఫికేషన్ ఇవ్వాలి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫైల్ చేయాలి. వాటికి క్లారిఫి కేషన్ తీసుకోవాలి. కానీ ఈ సందర్భంలో మాత్రం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలే దు. జాబితా తయారు చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మా త్రం కేంద్రానికి అధికారుల జాబితా వెళ్లింది. వారికే గుడ్డిగా ఐఏఎస్ కన్ ఫర్మ్ చేస్తూ.. ఉత్తర్వులు వెలువ డ్డాయి. అంటే తెరవెనుక మతలబు ఏం జరిగి ఉంటుందో ఊహించు కోవచ్చు.లి వాస్తవానికి 1995లో గ్రూప్ 2ఏ కింద (ఏపీపీఎస్ సీ) డిప్యూటీ తాసీల్దారులు (నాన్ గెజిటెడ్)గా కొందరు ఉద్యోగంలో చేరారు. నిబంధనల ప్రకారం గ్రూప్– 2ఏ క్యాడర్ అధికారులకు ఐఏఎస్ కన్?ఫర్మ్ చేయకూడదు. కానీ ప్రస్తుతం ఐఏఎస్ కన్?ఫర్మ్ అయినవారిలో పలువురు అధికారులు గ్రూప్–2ఏ అధికారు లే ఉన్నారు. ఇదెలా సాధ్యం. తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రూప్–1 పరీక్షలు నిర్వహించనందున గతంలో గ్రూప్–2ఏ అధికారులుగా జాయిన్ అయిన వారికి ఐఏఎస్ కన్?ఫర్మేషన్ కోసం పంపించామని కొందరు సీనియర్ అధికారులు అనడాన్ని రెవెన్యూ అధికారులు ఎత్తిచూపుతున్నారు. పలువురు అనర్హులకు, నిబంధనలను పక్కనపెట్టి, లోపాయికారీగా ఐఏఎస్ కన్ ఫర్మ్ చేశారంటూ మనీష్ తివారీ అనే సుప్రీంకోర్టు న్యాయవాది తాజాగా యూపీఎస్?ఈకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్ గా ఏ తేదీన జాయిన్ అయ్యారనేది పట్టించుకోకుండా ఐఏఎస్ కన్?ఫర్మ్ చేశారు. ఉదాహరణగా.. ఒక అధికారి 15.2.2017 నాడు అడ్ హాక్ పద్ధతిలో డిప్యూటీ కలెక్టర్?గా జాయిన్ అయ్యారు. అయితే ప్రస్తుతం ఐఏఎస్ కన్?ఫర్మ్ కోసం సదరు అధికారి జాయినింగ్ తేదీని 1.8.2014 గా చూపెట్టారు. అలాగే మరో అధికారి డిప్యూటీ కలెక్టర్?గా 12.7.2016 నాడు జాయిన్ అయితే.. 2.6.2014గా చూపెట్టారంటూ న్యాయవాది చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా 2014 నుంచి డిప్యూటీ కలెక్టర్ల సీనియారిటీ జాబితాలను తయారు చేయలేదని, ఈ విషయంలో అనేక వివాదాలపై హైకోర్టులోనూ కేసులున్నాయని న్యాయవాది ఫిర్యాదు చేశారు. సీసీఎల్ ఏ మెమో నెం.సీసీఎల్ ఏ–ఎస్ ఈఆర్/డీసీఎస్ ఎం/04/2024, తేది 6.11.2025 ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్ ప్యానళ్లను తయారుచేస్తున్నామని, సీనియారిని జాబితా సిద్ధం చేయాల్సి ఉందని తెలిపారు. కానీ ఐఏఎస్ కన్ ఫర్మ్ చేస్తూ.. జాబితా వచ్చేసింది. మతలబు ఏమిటి? వీటన్నింటిపైనా విచారణ చేయాలని, కన్?ఫర్మ్?చేసిన అధికారుల జన్మతేదీ, అపాయింట్?మెంట్ తేదీ, డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి చెందిన తేదీ, సీనియారిటీ జాబితాలను పరిశీలించాలని సదరు న్యాయవాది ఫిర్యాదు చేశారు.2022 నుంచి 2024 సంవత్సరాలకు సంబంధించి మొత్తం 16 మంది తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ అధికారులకు (రెవెన్యూ శాఖ) ఐఏఎస్ కన్ ఫర్మ్ చేస్తూ ఈనెల 21న కేంద్ర ప్రభుత్వం (డీవోపీటీ) ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో 2022 సంవత్సరానికి సంబంధించి మొత్తం 11 మంది అధికారులు, 2023 సంవత్సరానికి సంబంధించి ముగ్గురు, 2024కు సంబంధించి ఇద్దరు.. మొత్తం 16 మంది అధికారులకు ఐఏఎస్ హోదా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ జాబితా రిలీజ్ అవుతుండగానే ఒక్కసారిగా విమర్శలు మొదలయ్యాయి.పూర్తిగా నిబంధనలు పక్కనపెట్టి.. తమ అనుకున్నవారి జాబితాను కేంద్రానికి పంపించారని, దీనిపై కేంద్రం విచారించకుండానే జాబితాను అమోదించి.. ఐఏఎస్ హోదా ప్రకటించినట్టుగా రెవెన్యూ ఉద్యోగులే గగ్గోలు పెడుతున్నారు. మొత్తానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దవాళ్ల ఆశీస్సులతోనే ఇలా జరిగిందని.. అనర్హులకే అందలమెక్కించారని విమర్శలు వస్తున్నాయి

## రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్



**సికింద్రాబాద్:**గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో బాంబు స్క్వాడ్ బృందంతో మాక్ డ్రిల్ నిర్వహించారు. రైల్వే స్టేషన్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా డాగ్ స్క్వాడ్, బాంబు విస్పటన నివారణ బృందం ఆర్పీఎఫ్, జీఆర్పి పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ అనువు అనువు కుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్న రైళ్లతో పాటు సికింద్రాబాద్ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్పీఎఫ్ బాంబు స్క్వాడ్ విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణమాయి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈరోజు రాత్రి వరకు తనఖిలు కొనసాగుతాయని అనుమానిత వ్యక్తులు కనిపిస్తే విచారిస్తామని రైల్వే స్టేషన్ లోపలికి వస్తున్న ప్రయాణికుల లగేజీలను తనిఖీలు చేస్తున్నామని ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు. రైల్వే స్టేషన్ లో ఉన్న వెయింటింగ్ హాళ్లు ఇతర విభాగాల్లో సైతం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు.


2026
మేడారం జాతర
TGSRTC వరంగల్ రీజియన్, భక్తులకు విజ్ఞప్తి

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భమున భక్తుల రాకపోకల సౌకర్యమునకై రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారిచే ఈ క్రింది ప్రదేశముల నుండి మేడారం జాతర స్థలమునకు తేది 28-01-2026 నుండి 31-01-2026 వరకు ప్రత్యేక బస్సులు నడుపబడును. బస్సుల చార్జీల వివరములు :

| ప్రదేశము పేరు | చార్జీల వివరములు | ప్రదేశము పేరు | చార్జీల వివరములు | ప్రదేశము పేరు | చార్జీల వివరములు | ప్రదేశము పేరు | చార్జీల వివరములు | ప్రదేశము పేరు | చార్జీల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| హన్మకొండ | 250/- | మహబూబాబాద్ | 360/- | తాడ్వాయి | 60/- | భద్రాచలం | 300/- | మందమర్రి | 470/- |
| కాజీపేట | 250/- | గూడూరు | 300/- | గోదావరిఖని | 400/- | మణుగూర్ | 210/- | మంచిర్యాల | 440/- |
| వరంగల్ | 250/- | తొర్రూర్ | 360/- | హుస్నాబాద్ | 350/- | ఏటూరునాగారం | 80/- | శ్రీరాంపూర్ | 430/- |
| జనగాం | 400/- | వర్ధన్నపేట్ | 300/- | హుజూరాబాద్ | 320/- | మంగపేట | 110/- | చర్ల | 250/- |
| హైదరాబాద్ | 600/- | ఆత్మకూర్ | 210/- | కరీంనగర్ | 390/- | పాల్వంచ | 310/- | వెంకటాపూర్ | 150/- |
| హైదరాబదలోని | | మల్లంపల్లి | 190/- | పెద్దపల్లి | 420/- | ఖమ్మం | 480/- | వాజేడు | 120/- |
| వివిధ ప్రదేశాలు | 630/- | ములుగు | 160/- | మంథని | 350/- | కాళేశ్వరం | 360/- | పేరూరు | 160/- |
| ఘన్పూర్(స్టే) | 330/- | భూపాలపల్లి | 230/- | 8 ఇన్క్లేన్ | 400/- | సిరోంచ(మహ.) | 400/- | | |
| నర్సంపేట | 270/- | ఘన్పూర్ (ము) | 200/- | ఇల్లందు | 400/- | కాటారం | 290/- | | |
| కొత్తగూడ | 330/- | జంగాలపల్లి | 150/- | ఇల్లందు | 270/- | ఆసిఫాబాద్ | 590/- | | |
| పరకాల | 250/- | పస్రా | 80/- | (వయగుండాల) | | బెల్లంపల్లి | 520/- | | |
| చిట్యాల | 260/- | గోవిందరావుపేట | 100/- | కొత్తగూడెం | 350/- | చెన్నూర్ | 450/- | | |

రీజినల్ మేనేజర్,
వరంగల్

# మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. బస్‌స్టాండ్ ప్రారంభం...













- మొదటి పేజీ తరువాయి

వస్తే దూరంగా పార్కింగ్?, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగినదని అన్నారు.జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్?ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2024లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా, ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్ డిపో ను మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బస్? డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ, రూ.7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్? డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట, వాజేడు, వెంకటాపురం వంటి ప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్? అవుతాయని స్పష్టం చేశారు. అందుకే ఏటూరునాగారమే అనుకూల ప్రాంతమని సూచించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అలాగే మంగపేట, ములుగు తదితర మండలాల్లో మినీ బస్?స్టేషన్లను కూడా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా మేడారం అభివృద్ధి**

మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు, క్యూ లైన్ల రూపకల్పన పూర్తిగా మాస్టర్ ప్లాన్?కు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకువస్తున్నామని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని, తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏటూరు నాగారం ప్రాంతంలో ఆర్టీసీ డిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి భద్రాచలం సహా ఇతర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండేవని, **RTC** డిపో ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అలాగే మేడారం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జుణ-ా. మునిషేకర్ ఎడ్ ఖతీఎతీ, సోలోమన్ **ED ENGG** వెంకన్న **CTM(M&C), I<óŠsY Rm WI.** విజయభనువు **DY RM WL** బానుకిరన్, బృందం తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు

**348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ల ఏర్పాటు**

**అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

**నిరంతర విద్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను**







**హైదరాబాద్, జనవరి 24 అక్షర సవాల్ :** మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. ఈనెల 28 ప్రారంభమయ్యే జాతరకు హాజరయ్యే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరలకన్నా అదనపు ఏర్పాట్లను చేసింది. ప్రధానంగా రెడ్డిగూడెం నుండి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జంపన్న వాగులో ఉన్న 29 ఇంఫిల్ట్రేషన్ వెల్స్ ల పూడికను చేపట్టింది. స్నాన ఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (దీశీ ) లను పునరుద్దరించడంతోపాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లకు నిరంతర నీటిని అందించేందుకు ఇంఫిల్టరేషన్ వెల్స్ లో సుబ్మెర్సిబుల్ పంపులను ఏరాటు చేసి పైప్ లైన్లను నీటిపారుదల శాఖ చేపట్టింది.

నీటిపారుదల శాఖ ద్వారా దాదాపు రూ. 50 కోట్ల నిధులతో భక్తులకు ఏర్పాట్లు చేశారు. జంపన్న వాగు పొడుగునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లను, 119 డ్రస్ చెంగింగ్ రూమ్ లను, జంపన్న వాగులో నీటి మట్టాన్ని ఒకే తీరుగా ఉంచేందుకు 9 క్రాస్ బండ్ లను నిర్మించారు. వీటితోపాటు, జంపన్న ఘాట్ లపై ఉన్న మెట్ల మరమత్తులు, జంపన్న వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.

**అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

తాడ్వాయి మండలంలో దట్టమైన అడవిలో జరిగే ఈ మేడారం జాతర సందర్భంగా అటవీ సంరక్షణ తోపాటుగా పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రధానంగా, అటవీ సంపద ధ్వంసం కాకుండా ఉండేందుకు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాణాల నివారణ, దట్టమైన అడవుల గుండా వాహనాల రాకపోకల వేగాన్ని నియంత్రించడం లాంటి పనులను అటవీ శాఖ చేపట్టింది. వీటితోపాటు, ఖాళీగా ఉన్న అటవీ భూములలో పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించింది.

**నిరంతర విద్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను**

మేడారం జాతరలో అంత్యంత కీలకమైన విద్యుత్ శాఖ, 24 గంటలూ ఏ ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకు గాను 911 ఎలక్ట్రిక్ స్తంబాలు, 196 ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేసి వీటి నిర్వహణకు 350 అదనపు సిబ్బందిని నియమించింది. వీటితోపాటు, 43 పార్కింగ్ ప్రాంతాలలో కూడా విద్యుత్ సౌకర్యం కల్పించింది. ఇప్పటికే, జాతర ప్రాంతంలో ఉన్న 11 కేవీ, 33 కేవీ సబ్ స్టేషన్ లను సిద్ధం చేసింది. భక్తుల రక్షణ చర్యల్లో భాగంగా, 11 కేవీ, 33 కేవీ లైన్లు క్రాస్ అయ్యే జంపన్న వాగు వద్ద ఆరు గస్తీ టవర్లను ఏర్పాటుచేశారు. 50 ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఎమర్జెన్సీ బృందాలను నియమించారు. తాడ్వాయి, పస్రా మార్గంలో పెట్రోలింగ్ టీమ్ లను కూడా నియమించారు

# బిఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు... సరైంది కాదు..

**దళిత నాయకుడి షాపును కూల్చేస్తారా!**

**బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..**



**వరంగల్,జనవరి 24 అక్షర సవాల్ :** గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ షాపును కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేయడంపై బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. శనివారము రంగం పేట ఏరియా లో.. ఓ షాపును నిర్వహిస్తున్న.. దళిత నాయకుడు కొడకండ్ల సదంత్ షాపును కాంగ్రెస్ ప్రభుత్వం... కక్ష సాధింపు చర్యలో భాగంగా కూల్చివేయడం.. సరైంది కాదని.. ఓ దళిత కుటుంబం.. పొట్టపై కొట్టి ఏమి సాధిస్తారని ప్రశ్నించారు. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా.. బల్దియా అధికారులు... లక్షల రూపాయల సామాగ్రిని ధ్వంసం చేశారన్నారు. వెంటనే నష్ట పరివారం ఇవ్వాలని లేనియెడల దళిత సంఘాలు గులాబీ శ్రేణులతో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాస్యం విజయభాస్కర్, టిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మాక్ పార్లమెంట్ తో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన

**దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలు ఇవే:ప్రిన్సిపాల్ జి.శ్రీదేవి**




**నెక్కొండ, జనవరి 24 అక్షర సవాల్:** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక,అవగాహనాత్మక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి. శ్రీదేవి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ఈదునూరి వెన్నెల పార్లమెంట్ స్పీకర్?గా వ్యవహరించగా బి.సాత్విక,ఎం.అక్షర,జి.లహరి,ఎన్.చందన,ఎం.బిందులు వివిధ శాఖల మంత్రుల పాత్రలు పోషించారు.విద్యార్థులు చట్టసభా కార్యకలాపాలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ పార్లమెంట్ అనేది దేశానికి చట్టాలు రూపొందించే అత్యున్నత సంస్థగా పేర్కొన్నారు.ఓటర్లకు ప్రతినిధులుగా ఎంపికైన ప్రజాప్రతినిధులు చట్టసభలో చట్టాలు రూపొందించడం,ప్రశ్నోత్తరాల ద్వారా ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం ప్రధాన బాధ్యతలని వివరించారు.విద్యార్థులకు పార్లమెంటరీ వ్యవస్థ,రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సమకాలీన అంశాలపై అవగాహన పెరుగుతుందని,విమర్శలు-ప్రతివిమర్శలతో మేధోశక్తి మరింత పదును పడుతుందని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య విలువలు చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని,గౌతమి,దివ్యశ్రీ, లావణ్య,ధర్మనాయక్?,రామకృష్ణ,అశోక్ లతో పాటు ఇతర సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

# భర్త మద్యానికి బలి అయిన భార్య

**పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య - నెక్కొండలో విషాద ఘటన**

**నెక్కొండ,జనవరి 24 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకట్ నాయక్ తండాలో మద్యం మత్తు ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది.భర్త నిరంతర మద్యపానం,గృహ కలహాలతో మానసిక వేధింపులకు గురైన ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నెక్కొండ ఎస్సై ఎం.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారరౌ వెంకట్ నాయక్ తండాకు చెందిన బానోత్ సాలమ్మ (45) భర్త రాజు ప్రతిరోజూ మద్యం సేవిస్తూ ఎలాంటి పని చేయకుండా,తరచూ గొడవలకు దిగేవాడని తెలిపారు.మద్యం మానేయాలని మృతురాలు పలుమార్లు వేడుకున్నప్పటికీ అతడు వినకపోవడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైందన్నారు. ఈ క్రమంలో ఈ నెల 20న భర్త మద్యం మత్తులో ఇంటికి వచ్చి సాలమ్మతో ఘర్షణకు దిగడంతో,తీవ్ర మనోవేదనకు గురైన ఆమె అదే రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందును తాగినట్లు పేర్కొన్నారు.విషయం గమనించిన ఆమె ఇద్దరు కుమారులు వెంటనే నర్సంపేటలోని పావని ఆస్పత్రికి తరలించగా,అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని చక్రవర్తి ఆస్పత్రికి రిఫర్ చేశారు. అయితే చికిత్స



పొందుతూ జనవరి 23 సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో సాలమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి పెద్ద కుమారుడు బానోత్ సుధాకర్ ఫిర్యాదు మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఫిర్యాదిదారుని ఇంటి వద్దనే దరఖాస్తు స్వీకరించి ఎఫ్?ఐఆర్ నమోదు చేసినట్లు, కేసుపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై ఎం. మహేందర్ వెల్లడించారు. ఈ ఘటన మద్యం వల్ల కుటుంబాలు ఎలా విచ్ఛిన్నమవుతున్నాయో మరోసారి కళ్లకు కట్టిన విషాద ఉదాహరణగా నిలిచింది.

# మహానగర్ విస్తరణకు ఆర్థిక కష్టాలు...

- మొదటి పేజీ తరువాయి

గుర్తించి పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అధికారులు అంటున్నారు. జలమండలిని విస్తరణ ద్వారా తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నదే తమ లక్ష్యమంటున్నారు. నగరంలో 9వేల కిలో మీటర్ల రోడ్లలో 5వేల కిలో మీటర్ల ప్రధాన రోడ్లుండగా, దాదాపు 10వేల కిలో మీటర్ల మేర వర్షం నీటి డ్రైన్లు అవసరం ఉంది. కానీ గ్రేటర్?లో వెయ్యి కిలో మీటర్లే వర్షం నీటి డ్రైన్?లు ఉన్నాయి. అయితే రోజురోజుకూ కబ్జాలు పెరగడం.. మరో వైపు రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో డ్రెయిన్ వాటర్ లైన్లు కనిపించకుండా పోతున్నాయి. ఇక అభివృద్ధి పేరుతో అపార్ట్ మెంట్లు, కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్ లు షాపింగ్? మాల్స్? ఇలా తదితర వాణిజ్య వ్యాపార భవంతులు వెలుస్తుండటంతో చినుకు పడితే సిటీ రోడ్లన్నీ చెరువులుగా తలపిస్తున్నాయి. కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. వీటన్నిటినీ కట్టడి చేసేందుకు ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దించింది. హైడ్రాకు వస్తున్న సత్ఫలితాలతో జలమండలి, జీహెచ్?ఎంసీ విస్తరణను వేగవంతం చేసింది. కబ్జాదారుల నుంచి నగరాన్ని కాపాడి రాబోయే తరాల వారికి మంచి వాతావరణం, అభివృద్ధితోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం హైడ్రాను 2024, జూన్? 18న ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తక్కువ సమయంలోనే దేశంలో ఏ సంస్థకు ఇంతలా ప్రచారం కాలేదని మేధావులు, రాజకీయ నాయకులు, పండితులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. హైడ్రా పనితీరుతో ప్రతి ఒక్కరిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది. ఇప్పుడు పార్కులు, నాలాలు, చెరువులకు కబ్జా చేయాలన్నా, అక్రమ నిర్మాణాలు చేపట్టాలన్నా వణుకు పుట్టించారు. అయితే హైడ్రా ఏర్పాటు చేయకముందే కాంగ్రెస్ ప్రభుత్వంలో జీహెచ్ ఎంసీని మూడు మహానగర పాలక సంస్థలుగా చేయాలనే ఆలోచన ఉన్నదని విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగానే మహానగర పాలక



సంస్థలుగా విభజించే దిశగా ప్రక్రియ వేగం పుంజుకుంది. అధికారికంగా మూడు కార్పొరేషన్లుగా ప్రకటించకపోయినా, ఆ దిశగా అడుగులు వేస్తోంది. వచ్చే నెల 10వరకు ప్రస్తుత పాలక మండలి పదవీకాలం ఉండటంతో అప్పటిలోపు సిబ్బంది, ఇతరాత్ర విభజన ప్రక్రియను పూర్తి చేయాలనే స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం అందడంతో దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం చర్యలను వేగవంతం చేసింది. జీహెచ్?ఎంసీ పరిధిలోకి 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్ బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ పురపాలనలో ప్రభుత్వం నగర పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ విలీనంతో జీహెచ్ ఎంసీ 300 కార్పొరేషన్లు, 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్? కార్పొరేషన్?గా అవతరించిందని ప్రచారం జోరందుకుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన హైడ్రా తరహాలోనే జీహెచ్ ఎంసీని విస్తరించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ , సైబరాబాద్, మల్కాజ్ గిరి మూడు కార్పొరేషన్లుగా విభజించేందుకు అంతా సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఉన్నతా ధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందిని మూడు కార్పొరే షన్ లకు విభజన ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పటికే జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించిన ప్రభుత్వం, 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా జోన్?లకు పరిపాలన, ఆర్థిక, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్? విభాగాలకు అధికారులు, సిబ్బంది బదిలీలు చేస్తున్నారు. హైడ్రా, జీహెచ్ ఎంసీ తరహాలోనే జలమండలిని విస్తరిస్తున్నారు. జోన్లు, సర్కిళ్లు, సబ్? డివిజన్లు, వార్డులుగా సెక్షన్లగా విస్తరిస్తున్నారు. 12 జోన్లు, 60 సర్కిళ్లుగా విస్తరించే అవకాశముంది. 1450.2చ.కి.మీ. నుంచి 2,053.2చ.కి.మీ వరకు సేవలను అందిం చనున్నారు. తాగునీటి నల్లా కనెక్షన్లు 14,43,136, 9055.29 కి.మీ మురుగు నీటి పైపులైన్స్?, 4,80,269 మాన్ హోళ్లుండగా ప్రస్తుతం 583 ఏంజీడీల తాగునీరు సరఫరా చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించిన అనంతరం నివేదిక తయారు చేయనున్నారు. విస్తరణలో భాగంగా ఐదు జోన్ల(సర్కిల్?)కు అదనంగా కొత్తగా ఏడు జోన్లను ఏర్పాటు చేశారు. 59 సర్కిల్స్ (సబ్ డివిజన్) ఉండగా కొత్తగా మరొకటి ఏర్పాటు చేశారు. 192 వార్డులు (సెక్షన్?) ఉండగా అదనంగా మరో 108 ఏర్పాటు చేశారు. ఓఆర్?ఆర్? లోపలి ప్రాంతాల వరకు ఉన్న పరిధిని ప్రస్తుతం ఓఆర్?ఆర్? వెలుపల కూడా విస్తరించారు. జోనల్ అధికారులుగా చీఫ్ జనరల్ మేనేజర్లు(సీజీఎం) బాధ్యతలు చేపట్టనున్నారు. జోన్? పరిధిలో నాలుగు నుంచి ఆరు సర్కిళు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిసింది. జోనల్? కార్యాలయంలో ఇద్దరు చొప్పున జనరల్? మేనేజర్లు (జీఏంలు) ఉంటారు. ఒక్కో జీఎం రెండు నుంచి మూడు సర్కిళ్లను పర్యవేక్షిస్తారు. సర్కిళ్లలో సర్కిల్ అధికారిగా డిప్యూటీ జనరల్ మేనేజర్లు (డీజీఎంలు) బాధ్యతలు చేపట్టనున్నారు. వారు నాలుగు నుంచి ఐదు వార్డులను పర్యవేక్షించనున్నారు. వార్డు ఆఫీసర్లుగా మేనేజర్లు బాధ్యతలు తీసుకోనున్నారు. లేకపోతే ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

# జనాభా లెక్కల నోటిఫికేషన్ విడుదల

- మొదటి పేజీ తరువాయి

పెద్ద వివరాలు: యజమాని పేరు, వారు షెడ్యూల్డ్ లేదా ఇతర వర్గాలకు చెందినవారా అనే సమాచారం. కనీస వసతులు: తాగునీటి వనరు, నీటి లభ్యత, కరెంటు సౌకర్యం, మరుగుదొడ్డి రకం, డ్రైనేజీ వ్యవస్థ వివరాలు. వంటగది: వంటకు వాడుతున్న ఇంధనం , వంటగది సౌకర్యం ఉందా లేదా?

డిజిటల్ ఆస్తులు ఇతర వస్తువుల వివరాలు

రేడియో– ట్రాన్సిస్టర్, టెలివిజన్.

ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్ టాప్, కంప్యూటర్.

మొబైల్ ఫోన్, స్మార్ట్ ఫోన్ వివరాలు

సైకిల్, స్కూటర్, కారు లేదా వ్యాన్ వివరాలు.

ప్రధానంగా వినియోగించే తృణధాన్యాల వివరాలు



**ఎంతమందికి ఒక సర్వేయర్**

ఈ బృహత్తర కార్యాన్ని నిర్వహించడానికి భారత రిజిస్ట్రార్ జనరల్ కఠిన నిబంధనలను రూపొందించారు: సర్వేయర్లు: 1990 జనాభా లెక్కల చట్టం ప్రకారం ఉపాధ్యాయులు, ప్రభుత్వ గుమస్తాలు, స్థానిక అధికారులను ఎన్యూమరేటర్లుగా నియమిస్తారు. పని **భారం**: ప్రతి సర్వేయర్ కు 700 నుండి 800 మంది జనాభాను లెక్కించే బాధ్యత అప్పగిస్తారు. పర్యవేక్షణ: ప్రతి ఆరుగురు సర్వేయర్లకు ఒక సూపర్?వైజర్ ఉంటారు. అత్యవసర పరిస్థితుల కోసం 10శాతం అదనపు సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతారు. అధికారులు: జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్లు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. రెండవ దశ ఎప్పుడు మొదటి దశ గృహ గణన పూర్తయిన తర్వాత, రెండవ దశలో అసలైన జనాభా గణన ఉంటుంది. దీనికి సంబంధించిన ప్రత్యేక షెడ్యూల్, నోటిఫికేషన్ తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఒక వైపు సొంత జిల్లా.. మరోవైపు పార్లమెంట్ ఇన్ చార్జ్ బాధ్యతలు

- మొదటి పేజీ తరువాయి

పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూల ఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్న వారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు చూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్ గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు. ఇలాంటి సమయంలో ఇన్?చార్జ్?లుగా ఉన్న మంత్రు లు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది. అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూ డాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టా రు. ఇది తమకు ఒక టాస్క్?గానే ఉంటుందని కొందరు మంత్రులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్?కు ఒక మంత్రికి ఇన్?చార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడం వల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్?చార్జ్?గా వ్యవహరించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కేడర్ ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# సింగరేణి టెండర్లపై విచారణ..

- మొదటి పేజీ తరువాయి

ఎక్కువ వివాదం చేస్తున్నారని కేంద్రం కూడా చాలా టెండర్లకు ఈ నిబంధన అమలు చేస్తోందని భట్టివిక్రమార్క గుర్తు చేశారు. దీని ఆధారంగానే తప్పుడు కథనాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. 2018, 2021లో కోల్ ఇండియా పంపిన డాక్యుమెంట్?లో సైట్ విజిట్ అనే పదాన్ని చేర్చిందని తెలిపారు. అప్పుడు తమ ప్రభుత్వ అధికారంలో లేదు కదా అని ప్రశ్నించారు. గుజరాత్ మినరల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ టెండర్లు, 'రైట్స్' టెండర్లు, హిందుస్థాన్ కాపర్స్ సంస్థ టెండర్లు ఇలా చాలా వాటిలో సైట్ విజిట్ రూల్ ఉంచినట్టు వివరాలు బయపెట్టారు. ఇలాంటివన్నీ తెలుసుకొని మాట్లాడి ఉంటే బాగుండేదని సలహా ఇచ్చారు. అక్కడ ప్రభుత్వం చేయడానికి ఏం ఉండదని, సింగరేణి అనేది అటానమస్? బాడీ అనే విషయాన్ని మర్చి పోతున్నారని



అన్నారు. సింగరేణి నిర్ణయాలు మంత్రి వద్దకు రావని చెప్పారు. అయినా సరే తమపై ఆరోపణలు వచ్చినందున వెంటనే వాటిని రద్దు చేస్తున్నట్టు ఆదేశించినట్టు వెల్లడించారు. దీని ఆధారంగానే రాద్ధాంతం చేస్తున్నారని కేంద్రానికి లేఖలు రాస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. హరీష్?రావుకు దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వానికి రాసి ఉంటే విచారణకు ఆదేశించేవాళ్లమని చెప్పారు. ఇప్పటికైనా హరీష్?రావు లేఖ రాస్తే ముఖ్యమంత్రి వచ్చిన వెంటనే గత 12 ఏళ్ల నుంచి జరిగిన టెండర్ల ప్రక్రియపై విచారణ జరిపిస్తామని తెలిపారు. దీనికి సిద్ధమైతే ఆ మేరకు హరీష్?రావు రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకరిస్తూ లేఖ రాయాలని సవాల్ చేశారు. ఇప్పుడు కేంద్రం కూడా విచారణ జరుపుతుండటం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు.

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా...

- మొదటి పేజీ తరువాయి

చేయాలని నిర్ణయించారు. జనాభా గణన ఉన్నందున 2028 అసెంబ్లీ, 2029 పార్లమెంట్ ఎన్నికల వరకు పునర్విభజన పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



2001లో చేసిన 84 రాజ్యాంగ సవరణలో 2026 తర్వాత చేపట్టే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని అందులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని సెక్షన్ 28 (1) ప్రకారం తెలంగాణలో 153 కు, ఆంధ్రప్రదేశ్లో 225 కు పెంచుకునే వెసులబాటు కల్పించారు. దీని ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు సీట్లు పెరుగుతాయని భావించారు. సుప్రీంకోర్టులో నియోజకవర్గాల పునర్విభజన విషయమై పిటిషన్ దాఖలు అయింది. జన గణన తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో పునర్విభజన ఉంటుందని కేంద్రం కోర్టుకు తెలిపింది. జనగణన పూర్తయ్యే వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం 2027 జూన్ 4న జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది. జనగణనకు చాలా సమయం పడుతుందని 2029 ఎన్నికల వరకు పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2029 వరకు జనగణన పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియ పూర్తి అవుతుందో, ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే!

# విగ్రహాలు ఉండవు.. గంటలూ మోగవు..

- మొదటి పేజీ తరువాయి

కూడా వినిపించవు. అక్కడ ఉన్నది కేవలం ప్రకృతి మాత్రమే. అ ప్రకృతిలోనే ఆ ఆదివాసి దేవతామూర్తులు కొలువై ఉన్నారు. వాస్తవానికి మేడారాన్ని చాలామంది ఒక జాతరలాగా భావిస్తుంటారు. ఉత్సవం లాగా పేర్కొంటారు. కానీ అక్కడ జరిగేది అంతకుమించి. ఒక రకంగా చెప్పాలంటే లక్షల మంది భక్తుల హృదయాలను కదిలిస్తుంది



మేడారం. వారిలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తుంది ఆ ఉత్సవం. అందువల్లే సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకోవడానికి ఎంతో దూరం నుంచి భక్తులు వస్తుంటారు. గద్దెల వద్ద బంగారాన్ని సమర్పించి తమ మొక్కులు. తీర్చుకుంటారు. మేడారంలో ధీర వనితలుగా సమ్మక్క, సారలమ్మ రూపాంతరం చెందడం వెనుక అనేక కథలు ఉన్నాయి. ముఖ్యంగా కాకతీయ సేనలను ఎదిరించడంలో సమ్మక్క వీరత్వాన్ని ప్రదర్శించింది. తమ జాతి కోసం పోరాటాన్ని చేసింది. అందువల్లే ఆదివాసీలు సమ్మక్కను తమ ఇంటి ఆడబిడ్డగా కొలుస్తూ ఉంటారు. వీరత్వానికి సారలమ్మను ప్రతీకగా భావిస్తుంటారు. కాకతీయ సేనలకు వ్యతిరేకంగా సమ్మక్క కత్తి దూసింది. తమ ప్రాంత ప్రజలను కాపాడేందుకు వీర వనితగా అవతరించింది. కొలిచి మొక్కితే కోరికలు తీర్చే తల్లిగా సారలమ్మ రూపాంతరం చెందింది. ఇక సమ్మక్క సోదరి నాగులమ్మ కూడా ఇక్కడ విశేషమైన పూజలు అందుకుంటుంది. సమ్మక్క సోదరి నాగులమ్మ పగిడిద్దరాజును వివాహం చేసుకున్నట్టు ఇక్కడ గిరిజనులు చెబుతుంటారు. కాకతీయులతో నాడు జరిగిన పోరాటంలో నాగులమ్మ వీరోచితంగా పోరాడింది. ఆ తర్వాత సంపెంగ వాగు (ఇప్పుడు జంపన్న వాగు) లో ఆమె వీరమరణం పొందారు. ఆమె జ్ఞాపకార్థం అక్కడ గద్దె నిర్మించారు. మేడారం జాతర సందర్భంగా తొలి పూజలను నాగులమ్మకే చేస్తారు. నాగులమ్మ గద్దె వద్ద పూజలు చేసిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్ముతుంటారు. అందువల్లే సంతానం లేని వాళ్ళు ఆ గడ్డి వద్ద విశిష్టమైన పూజలు చేస్తారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.

# ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి

- మొదటి పేజీ తరువాయి

సింగరేణి భాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు....



విచారణకు పిలిచామని సజ్జనార్ చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా ? కేటీఆర్, హరీష్ సహా అందరినీ సాక్షిగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు ? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి ? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లే. ఇప్పటికైనా సిట్ కు స్వేచ్ఛ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది. ప్రజలను దోచుకున్నకేసులన్నీ కేసీఆర్ కుటుంబానికి లొట్టపీసు కేసుల్లాగే కన్పిస్తాయి. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారని అన్నారు.

కేటీఆర్ పెద్ద సంసారి అయినట్లు మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజాం అరాచకాలను మరువలేదు... నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్ లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ నా చాలెంజ్ కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతారు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే... మధ్యలోనే పారిపోతారు. 2014కు ముందే రోహింగ్యాలు పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. రోహింగ్యాలు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి రోహింగ్యాలకు ఇండ్లు మంజూరు చేసి రోహింగ్యాలకు మద్దతిస్తున్నారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే... శాంతిభద్రతలను కాపాడేదెవరు? సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలి. లేనిపక్షంలో ఆ రికార్డులన్నీ తారుమారు చేసే ప్రమాదముంది. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని అన్నారు.



# బెడ్ మీద కూర్చొని తింటున్నారా..?

మీకు మంచం మీద కూర్చుని టీవీ చూస్తూ భోజనం చేసే అలవాటు ఉందా..? అయితే మీరు తెలియకుండానే పెద్ద ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారు. చూడటానికి ఇది చాలా సౌకర్యంగా అనిపించినా.. మీ జీర్ణవ్యవస్థను, నిద్రను, చివరికి మీ చర్మాన్ని కూడా ఇది దెబ్బతీస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి రాత్రిపూట లేదా ఖాళీ సమయాల్లో మంచం మీద కూర్చుని, టీవీ చూస్తూనో లేదా మొబైల్ వాడుతూనో భోజనం చేయడం అలవాటు. ఇది ఎంతో హాయిగా, సౌకర్యంగా అనిపించవచ్చు. కానీ ఈ చిన్న అలవాటు మీ ఆరోగ్యానికి ఎంతటి చేటు చేస్తుందో తెలుసా..? మంచం మీద తినడం వల్ల కలిగే అనర్థాలపై ఆరోగ్య నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. మనం ఆహారం తిన్నప్పుడు మన శరీరం నిటారుగా ఉండాలి. అప్పుడే ఆహారం అన్నవాహిక ద్వారా కడుపులోకి సులభంగా వెళుతుంది. మంచం మీద కూర్చున్నప్పుడు మనం నిటారుగా ఉండము, దీనివల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావు. పడుకుని తినడం వల్ల ఆహారం అన్నవాహికలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన ఎసిడిటీ, గ్యాస్, గుండెల్లో మంటకు దారితీస్తుంది. మంచం మీద తింటున్నప్పుడు మన దృష్టి ఆహారం మీద కంటే టీవీ లేదా మొబైల్ స్క్రీన్‌పైనే ఎక్కువగా ఉంటుంది. దీనిని మైండ్‌లెస్ ఈటింగ్ అంటారు. అంటే మనం ఎంత తింటున్నామో మన మెదడుకు సరిగ్గా తెలియదు. దీనివల్ల అవసరానికి మించి ఎక్కువగా తినేస్తాం. ఫలితంగా ఊబకాయం, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. మంచం మీద తిన్నప్పుడు మనకు తెలియకుండానే చిన్న చిన్న ఆహార కణాలు పరుపులు, దుప్పట్లపై పడతాయి. ఇవి కంటికి కనిపించవు కానీ, బ్యాక్టీరియా, ఇతర కీటకాలను ఆకర్షిస్తాయి. దీనివల్ల చర్మ సంబంధిత అలర్జీలు, ఉబ్బసం ఉన్నవారికి శ్వాసకోశ సమస్యలు పెరగవచ్చు. మంచం పరిశుభ్రంగా లేకపోవడం వల్ల నిద్రలేమి సమస్యలు తలెత్తుతాయి. మెదడుకు మంచం అంటే నిద్రపోయే చోటు అనే సంకేతం ఉంటుంది. కానీ మీరు అక్కడే తినడం, ల్యాప్‌టాప్ వాడటం చేస్తే.. అది విశ్రాంతి తీసుకోవాల్సిన చోటా లేక పని చేయాల్సిన చోటా అని మెదడు గందరగోళానికి గురవుతుంది. దీనివల్ల

# ఆకు కాదిది ఔషధ గని




వాము ఆకులు యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్యానికి అమృతంగా పనిచేస్తాయి. జలుబు, గొంతులో గరగరతో బాధపడుతున్నవారికి వామ కులతో రసం చేసుకుని తాగితే కఫం అంతా క్లియర్ అవుతుంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు వాము ఆకులను నమలడం వల్ల, ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను దూరంగా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. వాము ఆకులను నీటిలో మరిగించి తాగడం వల్ల శ్వాసకోశ సమస్యలు దూరంగా ఉంటాయని అనేక పరిశోధనల్లో వెల్లడైంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.వాము ఆకులు మరిగించిన నీటిలో ఇంగువ, నల్ల ఉప్పు కలిపి తీసుకుంటే, అది కడుపు నొప్పి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. ఇవి అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి పంటి నొప్పి, తలనొప్పి, శరీర నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఆకులను మెత్తగా చేసి, ప్రభావిత ప్రాంతానికి లేపంగా అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వాము ఆకులతో చట్నీ కూడా తయారు చేసుకోవచ్చు. చట్నీ చేయడానికి, ఆకులను వెల్లుల్లి, పచ్చిమిర్చి, కొద్దిగా నిమ్మరసంతో కలిపి తయారు చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా వామాకుల రసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక తీవ్రమైన వ్యాధుల్ని నివారిస్తుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది. వాము ఆకుల రసం తీసుకోవడం ఆర్థరైటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపుల్ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాము ఆకుల రసం తాగడం వల్ల కళ్లకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన కళ్లు, కంటి చూపును నిర్వహించడానికి అవసరం. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. వాము ఆకు తింటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. ఈ ఆకు తింటే అధిక రక్తపోటు సైతం నియంత్రణలోకి వస్తుంది.

# రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారా?



నేటి జీవనశైలిలో చాలామంది సరైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. పని ఒత్తిడి, మొబైల్ వినియోగం, టీవీ, సోషల్ మీడియా వంటి అలవాట్ల కారణంగా రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం సాధారణమైపోయింది. అయితే, ఈ అలవాటు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మనిషి చాలా ఆరోగ్యకరమైన విషయాలకు దూరమవుతున్నాడు. అందులో ప్రధానమైనది నిద్ర. మారుతున్న జీవనశైలి, ఉద్యోగ సమయాలు ఇందుకు కారణమవుతున్నాయి. ఉద్యోగాలు చేస్తున్నవారు రాత్రి వేళల్లోనూ పనిచేయడం, ఇంట్లో ఉంటే ఫోన్లు, టీవీలకు అతుక్కుపోయి సమయానికి నిద్రపోవడం లేదు. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా మేల్కోవడం అనేవి రెండూ కూడా మనిషి ఆరోగ్యానికి హానికరమైనవేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి సమయంలో 7 గంటల కంటే తక్కువగా నిద్రపోయే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెబుతున్నారు. అందుకే రాత్రి సమయంలో తప్పనిసరిగా 7 గంటలపాటు నిద్రకు సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. నిద్ర తక్కువైతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి? నిద్ర అనేది శరీరానికి విశ్రాంతి మాత్రమే కాదు. శరీర కణాలు పునరుద్ధరించబడతాయి. మెదడు జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. హార్మోన్లు సమతుల్యం అవుతాయి. అందుకే పెద్దవారికి రోజుకు కనీసం 7?8 గంటల నిద్ర తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యంపై ప్రభావం.. తక్కువ నిద్ర వల్ల ఒత్తిడి (ాబితీవబబ) పెరుగుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు రావచ్చు. చిరాకు, కోపం ఎక్కువవుతాయి. గుండె సంబంధిత సమస్యలు.. నిద్ర లోపం దీర్ఘకాలంగా ఉంటే.. అధిక రక్తపోటు, గుండెపోటు ప్రమాదం, స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. షుగర్, బరువు పెరగడం.. తక్కువ నిద్ర వల్ల ఇన్సులిన్ పనితీరు తగ్గుతుంది. ఆకలి పెంచే హార్మోన్లు ఎక్కువవుతాయి. ఊబకాయం (ాఎవబతిబిఎ), టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. నిద్ర సరిపోకపోతే శరీరం వైరస్‌లు, ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తిని కోల్పోతుంది. దీంతో తరచూ జలుబు, జ్వరం, అలసట లాంటివి వస్తుంటాయి. జ్ఞాపకశక్తి, పనితీరు తగ్గడం.. తక్కువ నిద్ర ఏకాగ్రతను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి బలహీనమవుతుంది. పని లేదా చదువులో పని తీరు పడిపోతుంది.

# జామకాయ వీరికి యమ డేంజర్




జామపండును పేదవాడి యాపిల్ అని అంటారు. తక్కువ ధరలో దొరికే ఈ పండులో ఉండే పోషకాలు చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. అయితే అందరికీ ఈ పండు ఆరోగ్యాన్ని ఇవ్వదు. ఈ సూపర్‌ఫ్రూట్ అందరికీ సరిపడదు అన్న విషయం మీకు తెలుసా..? కొందరిలో ఇది జీర్ణ సమస్యలకు, మరికొందరిలో అలెర్జీలకు కారణమవుతుంది. ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన సూపర్‌ఫ్రూట్స్‌లో జామపండు ఒకటి. కేవలం రుచిలో మాత్రమే కాదు పోషకాల విషయంలోనూ ఇది మేటి. జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియం, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఒక జామపండులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అధికంగా ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారు మితంగా తీసుకుంటే మేలు జరుగుతుంది. అయితే ఆరోగ్యానికి అమృతంలా పనిచేసే జామపండు.. కొంతమందికి మాత్రం ఇబ్బందులను తెచ్చిపెడుతుంది. జామలో ఫ్రక్టోజ్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. శరీరం గ్రహించగలిగే దానికంటే ఎక్కువ విటమిన్ సి తీసుకున్నప్పుడు అది ప్రేగులలో కిణ్వ ప్రక్రియకు దారితీసి గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా నిద్రపోయే ముందు జామపండు తింటే ఈ సమస్య మరింత పెరుగుతుంది. జామపండు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఇది మంచిదే. కానీ అతిగా తింటే మాత్రం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 1-2 చిన్న పండ్లకు మాత్రమే పరిమితం అవ్వడం మంచిది. ఐబీఎస్ వంటి సున్నితమైన జీర్ణశయాంతర సమస్యలు ఉన్నవారికి జామలోని అధిక ఫైబర్ చికాకు కలిగించవచ్చు. దీనివల్ల కడుపు తిమ్మిరి, విరేచనాలు లేదా అధిక అపానవాయువు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి వారు తొక్క తీసి తినడం లేదా వండిన రూపంలో తీసుకోవడం ఉత్తమం. జామ ఆకులలోని కొన్ని బయోయాక్టివ్ సమ్మేళనాలు సున్నితమైన చర్మం ఉన్నవారికి అలెర్జీని కలిగించవచ్చు. దీనివల్ల చర్మం ఎర్రబడటం, దురద లేదా మంట రావచ్చు. చర్మ సమస్యలు ఉన్నవారు జామను వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి. జామపండును ఖాళీ కడుపుతో కాకుండా భోజనంతో పాటు లేదా స్నాక్ లాగా చిన్న భాగాల్లో తీసుకోవడం మంచిది. ఏ పండైనా మితంగా తీసుకున్నప్పుడే అది ఔషధంగా పనిచేస్తుంది. మీకు పైన పేర్కొన్న ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, జామను మీ డైట్‌లో చేర్చుకునే ముందు పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.

# ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కళ్యాణ్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌కమింగ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' చుట్టూ రోజుకో కొత్త అప్‌డేట్ హల్‌చల్ చేస్తోంది. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పవన్ కళ్యాణ్ ఇప్పటికే తనకు సంబంధించిన షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయట. మేకర్స్ ఈ సినిమాను ఏప్రిల్ 23 లేదా 24 తేదీల్లో థియేటర్లలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు డేట్స్‌లో ఒకటి మాత్రం ఫైనల్ అని అంటున్నారు. రిలీజ్ డేట్‌తో పాటు ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ టాక్ పవన్ ఫ్యాన్స్‌ను మరింత ఉత్సాహపరుస్తోంది. ఇటీవల 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి వేసిన హుక్ స్టెప్స్ ఎంతటి వైరల్ అయ్యాయో తెలిసిందే. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఆ స్టెప్స్‌కు ఫిదా అయిపోయారు. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్‌తో ఆ హుక్ స్టెప్ ట్రెండ్‌గా మారిపోయింది. ఇలాంటి హుక్ స్టెప్‌ను ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో కూడా చేయించేందుకు 'ఉస్తాద్ భగత్ సింగ్' టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ సాంగ్‌ను రెడీ చేస్తున్నారట. దర్శకుడు హరీశ్ శంకర్, ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కలిసి పవన్ కోసం స్పెషల్ హుక్ స్టెప్ సాంగ్‌ను డిజైన్ చేస్తున్నారని సమాచారం. తాజాగా హరీశ్ శంకర్, చంద్రబోస్ కలిసి ఉన్న ఫోటోలు కూడా బయటకు రావడంతో ఈ టాక్‌కు మరింత బలం చేకూరింది. ఈ వార్త నిజమైతే పవన్ కళ్యాణ్ స్టైల్‌లో హుక్ స్టెప్స్ థియేటర్లలో ఫ్యాన్స్‌ను ఊపేస్తాయనే చెప్పాలి. ఇప్పటికే పవన్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందని అంచనాలు ఉండగా, ఇప్పుడు ఈ హుక్ స్టెప్ సాంగ్ ఫ్యాన్స్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా మారనుందని భావిస్తున్నారు. పవన్ డాన్స్ స్టెప్స్‌కు థియేటర్లు రచ్చరచ్చే అవుతాయని సోషల్ మీడియాలో అభిమానులు ఇప్పటి నుంచే కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒక్కో అప్‌డేట్‌తో అంచనాలను మరింత పెంచేస్తోంది.






## 'డేవిడ్ రెడ్డి'తో స్ట్రాంగ్ రీఎంట్రీకి సిద్ధమైన మంచు మనోజ్.. రిపబ్లిక్ డేకు ఫస్ట్ లుక్ విడుదల!

మంచు మనోజ్ అభిమానులకు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న శుభవార్త అందింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన కొత్త సినిమాతో పవర్‌ఫుల్ రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు 'డేవిడ్ రెడ్డి' అనే ఇంటెన్స్ టైటిల్ ఖరారైంది. ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి బజ్ ఏర్పడగా, తాజాగా మనోజ్ చేసిన ప్రకటన అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచింది. జనవరి 26, 2026న, రిపబ్లిక్ డే సందర్భంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్లు మనోజ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ఆయన అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. జాతీయ పండుగ రోజున ఫస్ట్ లుక్ రిలీజ్ చేయడం సినిమాకు ప్రత్యేక హైప్‌ను తీసుకువచ్చే అంశంగా మారింది. ఈ సినిమా మనోజ్ కెరీర్‌లో ఒక కీలక మలుపుగా నిలవబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రీ-లుక్ పోస్టర్ సినిమాకి ఉన్న టోన్‌ను స్పష్టంగా చూపించింది. ముఖంపై రక్తంతో నిండిన గుడ్డ, కళ్లలో ఉగ్రతతో కనిపిస్తున్న మనోజ్ లుక్ చూసి ఇది పూర్తిస్థాయి మాస్, వైలెంట్ యాక్షన్ మూవీ అని అర్థమవుతోంది. ఇప్పటివరకు మనోజ్ చేసిన పాత్రలకు భిన్నంగా, ఈసారి మరింత రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారని అభిమానులు అంచనా వేస్తున్నారు. పోస్టర్ నుంచే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాకు హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తుండగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మొటుకూరి భరత్, నల్లగంగుల వెంకట్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం హై స్టాండర్డ్స్‌లో తెరకెక్కుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంగీతం విషయానికి వస్తే, 'కేజీఎఫ్' సినిమాతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రవి బస్రూర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ మూవీకి మరింత బలాన్ని చేకూర్చనుందని అంచనా. మనోజ్ తన పోస్ట్‌లో "దీ=ఖూూా జు=ూా దీజు+×చీూ" అనే క్యాప్షన్‌ను ఉపయోగించడం కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ ఒక్క లైన్‌తోనే 'డేవిడ్ రెడ్డి' ఎంత రఫ్, రియలిస్టిక్ యాక్షన్‌తో రూపొందుతోందో చెప్పేశారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్‌ట్యాగ్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై హైప్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు అందరి చూపు జనవరి 26, 2026న విడుదలయ్యే ఫస్ట్ లుక్‌పైనే ఉంది.



# వాలెంటైన్స్ డే స్పెషల్.. బిగ్ స్క్రీన్‌పై చైతూ-సాయిపల్లవి లవ్ స్టోరీ

నాగ చైతన్య,సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'లవ్‌స్టోరీ'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన ఈ ప్రేమకథా చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2021లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ చిత్రంలో చైతూ, సాయిపల్లవి నటనకు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఈ సినిమా చైతూ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ లవ్ ఎంటర్‌టైనర్‌ను మరోసారి బిగ్ స్క్రీన్‌పైకి తీసుకొస్తున్నారు. ఈ ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని హీరో నాగచైతన్య ట్విటర్ ద్వారా వెల్లడించారు. నా హృదయానికి హత్తుకున్న సినిమా లవ్ స్టోరీ.. ఈ ఏడాది ఫిబ్రవరి 14న మరోసారి థియేటర్లలో సందడి చేయనుందని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ లవ్ స్టోరీ మూవీ పోస్టర్‌ను పంచుకున్నారు. ఇది చూసిన అక్కినేని అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. లవర్స్ డే రోజున థియేటర్లలో మరోసారి లవ్ స్టోరీ చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## పవన్ కల్యాణ్‌తో సినిమాపై క్లారిటీ.. త్వరలోనే 10వ మూవీ..



దర్శకుడిగా వరుస బ్లాక్‌బస్టర్లు కొడుతున్న అనిల్ రావిపూడి.. 10వ సినిమా ఎవరితో? అని ఇప్పటికే చర్చ మొదలైంది. కొంతకా లంగా మన శంకర వరప్రసాద్ విజయాన్ని ఆస్వాదిస్తున్న ఆయన తాజాగా తన నెక్స్ట్ సినిమాపై అప్‌డేట్ ఇచ్చాడు. చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రలో నటించిన మన శంకరవర ప్రసాద్‌గారు మూవీ తాజాగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది.

**సరైన నిర్ణయం తీసుకోకపోతే**

ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఇది నాకు కాస్త కష్టమైన సమయం. ఎందుకంటే సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ తర్వాత నేను చేసిన సినిమా ఒక ఎత్తయితే.. ఇప్పుడు రెండు భారీ హిట్స్ తర్వాత సినిమా అంటే కాస్త గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. ఏం చేయాలి? ఎలా చేయాలి? అనే ఆలోచనలు ఎక్కువైపోతాయి. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకోకపోతే దారి తప్పిపోతాం. అందుకే పదిరోజులు గ్యాప్ ఇచ్చాను. తాజాగా వైజాగ్ టూర్‌లో ఒక ఆలోచన వచ్చింది. ఈసారి టైటిల్ ప్రకటన నుంచే ఒక విచిత్రమైన జర్నీ మొదలుకాబోతోంది. ఇది చూసి చాలామంది వామ్మో, ఇదేంట్రా బాబూ అనుకుంటారు. మరికొందరు హమ్మయ్య, ఇంకో సినిమాతో వస్తున్నాడు అనుకుంటారు. కచ్చితంగా ఒక మ్యాజిక్ అయితే జరగబోతోంది. టైటిల్ మాత్రం విచిత్రంగా ఉంటుంది. త్వరలోనే ఆ టైటిల్ ప్రకటిస్తాను.

**పవన్ కల్యాణ్‌తో కాదు!**

ఈ సినిమాలో నటీనటులను ఎవర్నీ అనుకోలేదు. కథ లైన్ మాత్రమే ఫిక్స్ అయ్యాను. అందులో ఎవరు చేస్తే బాగుంటుంది? ఎవరి డేట్స్ దొరుకుతాయి? అన్నది చూడాలి. అన్నింటికంటే ముఖ్యం డేట్స్ దరకడం కదా! జూన్, జూలైలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది. పవన్ కల్యాణ్‌ను నేను కలవలేదు, ప్రస్తుతానికైతే ఆయన్ను అయితే అనుకోలేదు అని చెప్పుకొచ్చాడు.

